క్లుప్తంగా

ఆనంద్‌మార్గ్ ఆశ్రమంలో అన్నదానం



ఆశ్రమంలో పిల్లలకు భోజనాలు వడ్డిస్తున్న మొల్లి అప్పారావు, వైఎస్సార్ సీపీ నాయకులు

ఆరిలోవ : జీవీఎంసీ పదో వార్డులో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూశాంతినగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయంత్రం వార్డు పరిధి ఇందిరానగర్‌లోని ఆనంద్‌మార్గ్ ఆశ్రమంలో పేద పిల్లలకు అన్నదానం చేశారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు స్థానిక నాయకులతో కలిసి పిల్లలకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆశ్రమం స్వామీజీ ఆచార్య సొమ్యానంద్ అవదూత పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పతివాడ కనకరాజు, వైదా నారాయణరావు, బొండా శ్రీనివాస్, పతివాడ వెంకటలక్ష్మి, వరలక్ష్మి, గోవింద్, కృష్ణ, శ్రీహరి, హేమంత్ పాల్గొన్నారు.

60 బస్తాల బియ్యం స్వాధీనం

ఎంవీపీ కాలనీ : ఎంవీపీ లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 60 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. ఈ ఘటనపై ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎంవీపీ సీఐ జె.మురళికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇసుకతోట కూడలిలో ఎంవీపీ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ టీమ్ వాహనాల తనిఖీలు నిర్వహించగా పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న బొలెరో వాహనాన్ని గుర్తించారు. వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 60 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. వీటిని అక్రమంగా తరలిస్తున్న భీమిలి మండలం, గొల్లల తిమ్మాపురం ప్రాంతానికి చెందిన కోర్రై గోపాలకృష్ణను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాహనంతోపాటు 60 బస్తాల (3 వేల కేజీలు) బియ్యం సీజ్ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ భరత్‌కుమార్ రాజు, సర్కిల్ - 11 సివిల్‌సప్లైస్ ఇన్‌స్పెక్టర్ డి.జానకి పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

ఎంవీపీ కాలనీ : ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త వెంకోజీపాలెంకు చెందిన డి.సన్నీడియోల్ (23) అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న సన్నీడియోల్ కొత్త వెంకోజీపాలెంలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఈ నెల 5న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



11వ వార్డు అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ మేయర్ హరి వెంకటకుమారి



13వ వార్డులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మొల్లి అప్పారావు, నాయకులు



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మొల్లి అప్పారావు, వైఎస్సార్ సీపీ నాయకులు



పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న మొల్లి అప్పారావు, నాయకులు



17వ వార్డులో వేడుకల్లో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు

రాజన్న పాలనలో ప్రజలందరికీ మేలు

- తూర్పు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మొల్లి అప్పారావు
- వాడవాడలా వేడుకగా వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు



20వ వార్డులో రక్తదాన శిబిరంలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మొల్లి అప్పారావు, నాయకులు

ఆరిలోవ : దివంగత మహా నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని విశాఖ తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని వార్డుల్లో ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మొల్లి అప్పారావు నేతృత్వంలో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు కార్పొరేటర్లు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల మొల్లి అప్పారావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో మేలు చేశారన్నారు. ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో సంక్షేమ పథకాలు అమలు చేసి తెలుగు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు.

- జీవీఎంసీ 9వ వార్డు పరిధి జోడుగుళ్లపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి మొల్లి అప్పారావు నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఉమ్మడి దాస్, నీరజ్ కుమార్, ఉమ్మడి అప్పారావు పాల్గొన్నారు.
- 11వ వార్డు పరిధి ముస్తపాకాలనీ వద్ద జీవీఎంసీ నిర్వహిస్తున్న నైట్ షెల్టర్‌లో మాజీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకుడు గొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కేకు కట్ చేసి అనాథ వృద్ధులకు పంచారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కె.మోహనరావు, షకీనా, అప్పారావు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 12వ వార్డు పరిధి చినగదిలిలో వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్తి మందారెడ్డి, సూర్యారావు, రొంగలి శ్రీనివాస్, బంధం శ్రీను, కొండమ్మ, గ్లోరీ, రాజు, సంజీవ్ పాల్గొన్నారు.
- జీవీఎంసీ 13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీ ఆఖరి బస్టాప్ వద్ద, రామకృష్ణాపురంలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు మొల్లి అప్పారావు నేతృత్వంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సత్యాల వెంకట్, జి.విక్టర్, ఎస్.సాగరిక, కె.శిరీష, పి.వాసు, వి.ఈశ్వరరావు, బి.దుర్గారావు, పోలారావు, బాబూరావు, గోవింద్, జగదీష్, శ్రీనివాస్, బేగం పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీ : జీవీఎంసీ 18వ వార్డులో వైఎస్సార్ సీపీ నాయకులు ఉమ్మడి కల్యాణ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు వృద్ధులు, పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు పేర్ల విజయచందర్, 20వ వార్డు అధ్యక్షుడు మువ్వల సురేష్, ఉమ్మడి కల్యాణ్, పరదేశి, ఎల్లాజీ, దుర్గారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

- 17వ వార్డ్ వైఎస్సార్‌సీపీ యూత్ ప్రెసిడెంట్ శీరాపు గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. పార్టీ సమన్వయకర్త మొల్లి అప్పారావు కేక్ కట్ చేశారు. అనంతరం జీవీఎంసీ కార్మికులకు బియ్యం పంపిణీ చేశారు. వార్డు అధ్యక్షుడు నీలారెడ్డి, సత్యవతి, మువ్వల సురేష్, జోషిలా పాల్గొన్నారు.

ఏయూలో ఘనంగా వేడుకలు

వైఎస్సార్ జయంతిని ఏయూలో ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, ఎంప్లాయిస్, పెన్షనర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు దేవరకొండ మార్కండేయులు ఏయూ మెయిన్ గేట్ దరి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

బీచ్‌రోడ్డు : జీవీఎంసీ 20వ వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మి సురేష్ ఆధ్వర్యంలో పెద్దవాల్తేర్ గాంధీ సెంటర్‌లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నియోజవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వార్డు యువజన విభాగం నాయకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తర్వాత పారిశుధ్య కార్మికులకు బియ్యం, వృద్ధులకు పండ్లు అందజేశారు. అనంతరం వార్డు సీనియర్ నాయకుడు బొర ఆంజనేయులును సన్మానించారు. ఈ సందర్భంగా మొల్లి అప్పారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పరిపాలించిన ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. నాయకులు యనమరెడ్డి కుమార్ రెడ్డి, కాగితాల లక్ష్మణ్ రెడ్డి, యనమరెడ్డి రమణ రెడ్డి, యనమరెడ్డి వెంకట రెడ్డి, పద్మజ, కాగితాల రవి కిరణ్ రెడ్డి, రవణమ్మ, యువత రెడ్డి, సత్యవతి, పద్మ, పిలక తరుణ్ రెడ్డి, గుంటుబోయిన నరేష్, పాలకొళ్ల శంకర్, అశోక్, నాని, భాష, సంధ్య, కాగితాల వెంకటరమణ రెడ్డి, కిల్లన రామప్రసాద్, ఆర్టీవో రాజు, కాగితాల రమేష్ రెడ్డి, కాగితాల రామ్ మోహన్ రెడ్డి, కాగితాల చిన అప్పారావు, ధర్మాల కన్నయ్య రెడ్డి, చంద్రన తిలక్ పాల్గొన్నారు.

- జీవీఎంసీ 28వ వార్డులోని వేమన మందిరం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కార్పొరేటర్ పల్లా అప్పలకొండ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పల్లా దుర్గారావు, కార్యకర్తలు పాల్గొన్నారు..



28వ వార్డులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు

మహోన్నత వ్యక్తి వైఎస్సార్



పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ 15వ వార్డు ఇన్‌ఛార్జి నడింపల్లి క్రిష్ణంరాజు



23వ వార్డులో వైఎస్సార్ జయంతి వేడుకల్లో వైఎస్సార్ సీపీ నాయకులు



ఏయూలోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు



22వ వార్డులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి పీతల గోవింద్



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ నాయకులు

మద్దిలపాలెం : జీవీఎంసీ 15వ వార్డు సింహాద్రిపురంలో వైఎస్సార్ చిత్రపటానికి వార్డు ఇన్‌చార్జి, మాజీ కార్పొరేటర్ నడింపల్లి క్రిష్ణంరాజు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. పార్టీ వార్డు అధ్యక్షుడు కణితి మరియదాసు, బుగత యేసురత్నం, కుదిరెళ్ల వెంకటరావు, నూకరాజు, వెలంగని రావు, భాస్కర్, రాజేష్, బాబూరావు, రాజారావు, తరుణ్, మేరీ, శాంతకుమారి, మరియమ్మ, రామలక్ష్మి, పోలరాజు, ఈశ్వర్‌రావు పాల్గొన్నారు.

- ఏయూలోని వైఎస్సార్ విగ్రహానికి ఏయూ వైఎస్సార్‌ట్రేడ్ యూనియన్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. యూనియన్ అధ్యక్షుడు చిన్నపిల్లి లక్ష్మణబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాదర్‌బాబా, నాయకులు ఎస్.రమణారెడ్డి, అన్నబాబు, మలేశ్వరరావు, సీతారామ్, షరీఫ్, ఒమ్మి రమేష్, త్రినాథ్, రాజు, కాశీ పాల్గొన్నారు.
- ఏయూలోని వైఎస్సార్ విగ్రహానికి ఏయూ వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ నాయకులు డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ బోరుగడ్డ దేవదత్, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ శిరీష్, డాక్టర్ సుధీర్ పాల్, డాక్టర్ సురేంద్ర, డాక్టర్ తుల్లి చంద్రశేఖర్, మార్కండేయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సేవలను గుర్తు చేసుకున్నారు.
- పేదల పెన్నిధి వైఎస్సార్ ప్రతి ఒక్కరి గుండేల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి అని వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలను జీవీఎంసీ 16 వార్డు కార్పొరేటర్ మొల్లి లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం సీతమ్మధారలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు చీరలు, పారిశుధ్య సిబ్బందికి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ వార్డు అధ్యక్షుడు చొల్లంగి నాగేశ్వరరావు, పోలరత్నం, కందిమల్ల రాజశేఖర్, కొంగరాని రాంబాబు, మీసాల ప్రదీప్ పాల్గొన్నారు.
- జీవీఎంసీ 22వ వార్డు పీతలవానిపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి పార్టీ వార్డు ఇన్‌చార్జి పీతల గోవింద్ నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 23వ వార్డు చైతన్యనగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్స్ అందజేశారు. వార్డు ఇన్‌చార్జి పులగం సూర్యనారాయణ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ బోస రమణారెడ్డి పాల్గొన్నారు.



వైభవంగా కనకమాంబ జాతర

మద్దిలపాలెం : జీవీఎంసీ 16వ వార్డు ఇసుకతోట సమీప శ్రీ కనకదుర్గమాంబ జాతర మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామ సేవా మండలి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమాభిషేకాలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు అమ్మవారికి తొలి పూజతో ఉత్సవం ప్రారంభమైంది. పలువురు ప్రముఖులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సేవా మండలి అధ్యక్షుడు కోటబిల్లి త్రినాథ్ మాట్లాడుతూ ఏటా ఆషాఢ మాసంలో అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని చదరం పట్టు నుంచి వీధుల్లో ఊరేగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సూరిశెట్టి అప్పలరాజు, సత్యనారాయణ, సెంటకోట రమేష్, రాపేటి గోపి, రాజు, పెంటకోటు చిన్నిబాబు పాల్గొన్నారు.

అప్పుఘర్ తీరంలో ఏర్పాట్లు

- డ్రెస్సింగ్ రూమ్స్, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు
- పరిశీలించిన జేసీ మయూర్ అశోక్



అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలిస్తున్న జేసీ మయూర్ అశోక్

ఎంవీపీ కాలనీ : గిరి ప్రదక్షిణకు అప్పుఘర్ సముద్ర తీరం సిద్ధమైంది. బుధవారం భారీ భక్తజనం సింహగిరి చుట్టూ 32 కిలోమీటర్లు ప్రదక్షిణ చేయనున్నారు. దీంతో ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఎంవీపీ కాలనీ అప్పుఘర్ సముద్ర తీరంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి సముద్ర స్నానాలు ఆచరిస్తారు. అనంతరం తిరిగి ప్రదక్షిణ ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో అప్పుఘర్ తీరంలో భక్తుల అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. మొబైల్ టాయిలెట్స్‌తోపాటు లుంబిని పార్కును ఆనుకుని డ్రెస్సింగ్ రూమ్స్ సిద్ధం చేశారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు పూర్తి స్థాయిలో వెలిగేలా మరమ్మతులు చేశారు. అప్పుఘర్ కూడలి కేంద్రంగా ప్రత్యేక పోలీసు బలగాలతోపాటు 108 వాహనాలను సిద్ధంగా ఉంచారు. భక్తులు స్నానాలు చేసే క్రమంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. బీచ్‌రోడ్డులో రాకపోకలను సైతం రద్దు చేశారు. అప్పుఘర్, ఎంవీపీ సర్కిల్స్‌లో జీవీఎంసీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం తాగునీటి స్టాల్స్, ప్రత్యేక హెల్ప్ డెస్కులను అందుబాటులో ఉంచారు. బుధవారం ఆయా ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పరిశీలించారు. ఏర్పాట్లపై జీవీఎంసీ, ఇంజినీరింగ్, పోలీసు బృందాలకు పలు సూచనలు చేశారు. పలువురు జోన్ - 3 అధికారులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణకు సిద్ధం



బీఆర్‌టీఎస్‌లో భక్తుల కోసం దేవస్థానం వేసిన టెంట్లు

- బీఆర్‌టీఎస్‌లో భక్తులకు సౌకర్యాలు
- తాగునీరు, వైద్య సేవలు, మరుగుదొడ్ల ఏర్పాటు
- ప్రసాదాల పంపిణీకి స్థలాలు రిజర్వ్ చేసుకున్న స్వచ్ఛంద సంస్థలు



ముడసర్లోవ వద్ద జీవీఎంసీ ఏర్పాటు చేసిన తాత్కాలిక మరుగుదొడ్లు



రామకృష్ణాపురం వద్ద బీఆర్‌టీఎస్ రోడ్డుపై ఇసుక, పిక్క ఊడ్చుతున్న కూలీలు

ఆరిలోవ : శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి గిరి ప్రదక్షిణకు బీఆర్‌టీఎస్ సిద్ధమైంది. భక్తులకు అసౌకర్యం కలగకుండా సింహాచలం దేవస్థానం అధికారులు, పోలీసులు, జీవీఎంసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. గిరి ప్రదక్షిణ భక్తులకు తాగు నీరు, వైద్య సేవలు అందించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడానికి స్వచ్ఛంద సంస్థలు రెండు రోజుల నుంచి స్థలాలు రిజర్వ్ చేసుకుంటున్నాయి. రోడ్డు పక్కన కొందరు ఇప్పటికే టెంట్లు వేశారు. ప్రతి సంవత్సరం అధిక సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షిణ చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా లక్షల్లో భక్తులు గిరిప్రదక్షిణ చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. భక్తుల రద్దీకి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. అడవివరం నుంచి హనుమంతవాక వరకు బీఆర్‌టీఎస్‌లో ఇప్పటికే ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. దీంతోపాటు తూర్పు నియోజకవర్గం పరిధి హనుమంతవాక నుంచి విశాలాక్షినగర్, జోడుగుళ్లపాలెం, తెన్నేటి పార్కు, వెంకోజీపాలెం, హెచ్‌బీకాలనీ, సీతమ్మధార వరకు జీవీఎంసీ, సింహాచలం దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వర్షం కురిసినా ఇబ్బంది లేకుండా ఉండేలా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేస్తున్నారు. సాధారణంగా సింహాచలం తొలి పావంచా వద్ద భక్తులు కొబ్బరి కాయ కొట్టి నడక ప్రారంభించడం ఆనవాయితీ. ఇప్పుడు పైనాపిల్‌కాలనీ, అడవివరం మధ్యలో కొత్తగా నిర్మించిన ఘాట్ రోడ్డు వద్ద కూడా తొలి పావంచా మూడేళ్లుగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది కూడా అక్కడ స్వామికి కొబ్బరి కాయలు కొట్టి నడక ప్రారంభించే విధంగా దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు. దానికి సమీపంలో అడవివరం కూడలి నుంచి పైనాపిల్‌కాలనీ, ముడసర్లోవ, చినగదిలి, పెదగదిలి, హనుమంతవాక వరకు బీఆర్‌టీఎస్ రోడ్డు సుమారు 9 కిలోమీటర్లు పొడవున 4 నుంచి 5 లైన్లతో ఉంది. అక్కడి నుంచి హనుమంతవాక కూడలి, విశాలాక్షినగర్, జోడుగుళ్లపాలెం వరకు సింగిల్ లైన్‌లో ప్రధాన రహదారి ఉంది. జోడుగుళ్లపాలెం నుంచి తెన్నేటి పార్కు మీదుగా అప్పూఘర్ వరకు రెండు లైన్‌ల బీచ్ రోడ్డు, ఎంవీపీ కాలనీ మీదుగా వెంకోజీపాలెం, హెచ్‌బీకాలనీ, సీతమ్మధార వరకు డబుల్ రోడ్డు ఉన్నాయి. ఆయా రోడ్లలో ఆరిలోవ, ఎంవీపీ పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

తూర్పు నియోజకవర్గం పరిధి అడవివరం కూడలి నుంచి ముడసర్లోవ, హనుమంతవాక మీదుగా అప్పూఘర్, ఎంవీపీకాలనీ, వెంకోజీపాలెం, హెచ్‌బీ కాలనీ, సీతమ్మధార వరకు జీవీఎంసీ అధికారులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బీఆర్‌టీఎస్‌లో రోడ్లను పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. గోతులు పడిన చోట్ల తారు కలిపిన పిక్కతో పూడ్చి భక్తులు నడవడానికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. దీంతోపాటు రోడ్డులో వెలగని విద్యుత్ దీపాలను పరిశీలించి తొలగించారు. వాటి స్థానంలో కొత్తవి అమర్చారు. అడవివరం, పైనాపిల్‌కాలనీ, శ్రీకృష్ణాపురం, రామకృష్ణాపురం, ముడసర్లోవ, చినగదిలి, విమ్స్ ఆస్పత్రి, జోడుగుళ్లపాలెం, అప్పూఘర్ వద్ద జీవీఎంసీ తాత్కాలిక మరుగుదొడ్లను సిద్ధం చేశారు. వైద్య విభాగం సహకారంతో అంబులెన్స్‌లు సిద్ధం చేశారు. ప్రథమ చికిత్స కోసం వైద్య శిబిరాల ఏర్పాటుకు టెంట్లు వేసి క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

భక్తుల రక్షణకు పోలీసుల ప్లానింగ్

బీఆర్‌టీఎస్ రోడ్డులో అడవివరం కూడలి నుంచి హనుమంతవాక వరకు, విశాలాక్షినగర్, జోడుగుళ్లపాలెం, బీచ్‌రోడ్డులో జోడుగుళ్లపాలెం నుంచి అప్పూఘర్ వరకు ఆరిలోవ పోలీసులు భక్తులకు రక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి ఎక్కడ ఏయే చర్యలు చేపట్టాలో ఆలోచనకు వచ్చారు. ఇందులో భాగంగా హనుమంతవాక కూడలిలో ఓ ఏసీపీ స్థాయి అధికారి, కొందరు సీఐలు, ఎస్ఐలతోపాటు మరో 40 మంది సిబ్బందితో విధులు నిర్వహించడానికి సన్నాహాలు చేపట్టారు. దీంతోపాటు ప్రతీ 100 మీటర్లకు మహిళ, పురుష కానిస్టేబుళ్లు ఉండేవిధంగా చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 150 మందికి పైగా ఏఆర్, లా అండ్ ఆర్డర్ పోలీసులు విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నారు.



బీఆర్‌టీఎస్‌లో హెల్త్ సిటీ వద్ద క్రేన్‌తో వీధి దీపాలకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

స్వచ్ఛంద సంస్థల స్టాల్స్

ప్రతి సంవత్సరం గిరిప్రదక్షిణ భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడానికి స్వచ్ఛంద సంస్థలు, పలు ఆలయాల కమిటీలు, కాలనీ సంఘాలు, కుల సంఘాలు బీఆర్‌టీఎస్ పక్కన స్టాల్స్ ఏర్పాటు చేస్తుంటాయి. ఈ ఏడాది కూడా స్వచ్ఛంద సంఘాలు ప్రసాదం పంపిణీకి సిద్ధమవుతున్నాయి. బీఆర్‌టీఎస్‌లో ఫుట్‌పాత్‌లపై ఇప్పటికే పలువురు స్థలాలను రిజర్వ్ చేసుకుని టెంట్లు వేస్తున్నారు. పలు రకాల ప్రసాదంతోపాటు టీ, తాగునీరు, మజ్జిగ, మందులు కూడా పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్నారు.

పర్యాటకుల కోసం మరుగుదొడ్లు



ఆర్‌కే బీచ్ వద్ద మరుగుదొడ్లు పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, అధికారులు

ఏయూ క్యాంపస్ : బీచ్‌కి వచ్చే పర్యాటకులకు అవసరమైనన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన ఆర్‌కే బీచ్ వద్ద ఉన్న టాయ్‌లెట్స్‌ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న టాయ్‌లెట్స్‌కి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా అవుతోందని, అయితే వీటికి నేరుగా పైప్‌లైన్ ద్వారా నీరు సరఫరా చేయాలని సూచించారు. పెరుగుతున్న పర్యాటకుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు పెంచాలని, అదనంగా నిర్మాణానికి అనువైన స్థలం చూడాలని ఆదేశించారు. అక్కడే వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులతో మాట్లాడారు. వ్యర్థాలు డస్ట్‌బిన్‌లో వేయాలని సూచించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాస రచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

మద్దిలపాలెం : ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జనాభా పరిశోధన కేంద్రం (పాపులేషన్ రీసెర్చ్ సెంటర్), స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఏయూ సంయుక్తంగా 'ప్రపంచ జనాభా దినోత్సవం'ను పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మంగళవారం నిర్వహించారు. ఏయూ అనుబంధ కళాశాలలు, విశ్వవిద్యాలయంలోని కళాశాలలు, విభాగాల డిగ్రీ, పీజీ విద్యార్థులు 70 మంది పాల్గొన్నారు. పోటీల విజేతలకు ఈ నెల 11న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తారు. కార్యక్రమంలో పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ హానరరీ డైరెక్టర్, స్టాటిస్టిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ బి.మునిస్వామి, డాక్టర్ వై.రమణ, డాక్టర్ సీహెచ్.పాదాలు, డాక్టర్ టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.